వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 256 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మార్చి 2025 | వెల : రూ 10/-



## సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

- నీవు క్షేమంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాం
- భారత్‌లో పర్యటించాలని ఆకాంక్షిస్తున్నాం
- సునీతా విలియమ్స్‌కు మోడీ లేఖ

న్యూఢిల్లీ

భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ కొన్ని నెలల ఎదురుచూపుల తర్వాత పుడమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పందించారు. మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం అని సునీతకు లేఖ రాశారు. ఆమె సురక్షితంగా భూమిపైకి తిరిగిరావాలని, ఆరోగ్యంగా ఉండాలని మోదీ ఆకాంక్షించారు.



## నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

- అంతకు ముందే కేబినేట్‌లో చర్చించి ఆమోదం

హైదరాబాద్,
తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో బుధవారం ఉదయం 11.14 గంటలకు ప్రవేశపెట్టనున్నారు. బడ్జెట్‌ను ముందుగా కేబినేట్ ఆమోదించాల్సి ఉంటుంది. దీంతో ఉదయం 9.30 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ కమిటీ హాలులో మంత్రివర్గ సమావేశమై

-మిగతా 3 లో



## ఐఎస్ఎస్‌ను వీడిన సునీతా విలియమ్స్..

నేడు ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో ల్యాండింగ్

హైదరాబాద్
తొమ్మిది నెలలపాటు అంతరిక్షకేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ , బుచ్ విల్మోర్ తోపాటు మరో ఇద్దరు వ్యోమగాములు ఎట్టకేలకు భూమికి చేరబోతున్నారు. ఈ క్రమంలో ఐఎస్ఎస్ నుంచి వీరి తిరుగు ప్రయాణం మొదలైంది. వ్యోమగాములను భూమ్మీదకు తీసుకొచ్చేందుకు

-మిగతా 3 లో



# బీసీల లెక్కలు తీసి దాసుకోలె

- దుర్బుద్ధి ఉన్నోళ్లు ఈ సర్వేలో పాల్గొనలేదు
- ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కులగనన
- 50% మించొద్దని సుప్రీంకోర్టు చెప్పలేదు.. లెక్కలడిగింది
- 22 న ఢిల్లీ బీసీ సంఘాలు మీటింగ్ కి రాహుల్ వచ్చేలా ప్రయత్నం చేస్తా
- హైదరాబాద్ నుండి ఒక రైలు ఏర్పాటు చేద్దాం
- రాహుల్ గాంధీకి అభినందన సభ పెట్టండి
- బీసీ సంఘాల నేతలతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,
కుల గణన చేపట్టి బీసీల లెక్కలు తీసి గత ప్రభుత్వం మాదిరిగా తాము లాకర్లో దాచుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ అసెంబ్లీ కమిటీ హాలులో బీసీ సంఘాల నాయకులు ముఖ్యమంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తాము చాలా పకడ్బందీగా కులగనన సర్వే చేపట్టామని అన్నారు. కొంతమంది దుర్బుద్ధి ఉన్నోళ్లు సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. -మిగతా 3 లో



## కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి


- హైడ్రా పేరుతో వసూళ్ల దందా
- పేదల ప్రతాపాలు.. పెద్దలతో ఒప్పందాలు
- మాజీమంత్రి కేటీఆర్

హైదరాబాద్
అక్రమ వసూళ్ల కోసమే కాంగ్రెస్ పార్టీ హైడ్రాను తీసుకొచ్చిందని మాజీమంత్రి కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి.. కమీషన్లు ఎక్కడ వస్తాయో అక్కడ దృష్టి పెట్టిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైడ్రా పేరుతో వసూళ్ల దందా.. మూసీ పేరుతో

-మిగతా 3 లో

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

- ఆదినుంచి దళితులకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ
- దళితులను ముందువరసలో నిలిపింది కాంగ్రెస్ పార్టీయే
- ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్
ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటోందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవకాశాలు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్‌కు కేంద్రంలో వివిధ శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా

-మిగతా 3 లో

# భూములు తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పు



- సభ హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే
- ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న కాంగ్రెస్
- ఆంధ్రా జలదోపిడీతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీటి సమస్య
- చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్,
శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుందని విమర్శించారు. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్‌చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్‌ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్‌ఎండీఏ ఆస్తులు

-మిగతా 3 లో



## పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

- చర్చల లేని రోజే కేసీఆర్ వచ్చి వెళతారు
- మామూలు రోజుల్లో సభను ఎదుర్కొనే ధైర్యం లేదు
- దేవాదుల పంపులను ప్రారంభించిన మంత్రులు

వరంగల్,
గత పదేళ్లు దేవాదులను నిర్లక్ష్యం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. వైఎస్సార్ ఉన్నప్పుడే దేవాదుల ఫేజ్ 1 పూర్తయిందన్నారు. మూడో ఫేజ్ పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. దేవాదుల పంప్ హౌస్ ఫేజ్ 3

-మిగతా 3 లో



## చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణ

- ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీం అసహనం
- ప్రజాస్వామ్యంలో పోలీస్ రాజ్యం కారాదని వ్యాఖ్య

న్యూఢిల్లీ
ట్రయిల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. చాలా సాధారణ కేసుల్లో దర్యాప్తు పూర్తయినప్పటికీ బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పు బట్టింది. ప్రజాస్వామ్య దేశం పోలీసుల రాజ్యంలా పని చేయకూడదని హితవు పలికింది. ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఒక ప్రజాస్వామ్య దేశం పోలీసుల

-మిగతా 3 లో

# థర్డ్ డిగ్రీ ప్రయోగించారా?

## పోసానికి న్యాయమూర్తి ప్రశ్న



**గుంటూరు,** ప్రజా స్వేచ్ఛ

థర్డ్ డిగ్రీ ప్రయోగించారా అంటూ సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని గుంటూరు కోర్టు న్యాయమూర్తి ప్రశ్నించారు..సీఐడీ విచారణపై పోసానిని గుంటూరు కోర్టు జడ్జి ప్రశ్నించారు.. విచారణ సక్రమంగా జరిగిందా? థర్డ్ డిగ్రీ వాడారా? అని ప్రశ్నించగా.. జడ్జి ప్రశ్నలకు సమాధానమిచ్చిన పోసాని.. థర్డ్ డిగ్రీ ఉపయోగించలేదు, లాయర్ల సమక్షంలోనే విచారణ జరిగిందని తెలిపారు.. ఇక, గుంటూరు కోర్టులో విచారణ ముగిసిన తర్వాత.. గుంటూరు సబ్ జైల్‌కు పోసాని కృష్ణమురళిని తరలించారు. పోసాని కృష్ణ మురళిని సీఐడీ పోలీసులు ప్రశ్నించారు.. నాలుగు గంటలపాటు– పోసానిని విచారించారు పోలీసులు.. విచారణలో అనేక అంశాలపై పోసాని ప్రశ్నించారు.. అయితే, సమయం సరిపోకపోవడంతో మరోసారి పోలీసుల విచారణకు అడిగే అవకాశం ఉందంటు–న్నారు.. మరోవైపు, పోసాని కృష్ణమురళి పై సీఐడీ పోలీసులు నమోదు చేసిన కేసులో బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా పడింది.. అయితే, సీఐడీ పోలీసుల విచారణ అనంతరం మరో సారి గుంటూరు జీజీహెచ్‌కు పోసాని కృష్ణ మురళిని తరలించారు వైద్య పరీక్షలు నిర్వహించారు.. వైద్య పరీక్షలు అనంతరం పోసానిని గుంటూరు జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎ–క్సైజ్ కోర్టులో హాజరు పరిచారు సీఐడీ పోలీసులు..

# మూసీ పునరుజ్జీవనంపై వెనకడుగు లేదు

## మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం



**హైదరాబాద్,** ప్రజా స్వేచ్ఛ

మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎవరికైనా అపోహలుంటే నివృత్తి చేస్తామని చెప్పారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంపై శాసనమండలిలో సభ్యులు మహేశ్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, బల్మూరి వెంకట్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు.

మూసీ ఒడ్డున ఉంటున్న పేదలు, మధ్య తరగతి ప్రజల కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వాళ్లు ఇతరులను నమ్మి మోసపోయారని గుర్తించి వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు– చేస్తున్నం. తెలిసి తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు. తెలియకుండా ఇబ్బంది పడుతున్న వారికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. గంగానది, సబర్మతి నది పునరుజ్జీవం కార్యక్రమానికి ఇచ్చినట్లు– మూసీ నదికి కూడా నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే అనేక సార్లు సీఎం కూడా కోరారని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం గుజరాత్, యూపీలపై చూపిస్తున్న ప్రేమ తెలంగాణ రాష్ట్రంపై చూపించడం లేదని విమర్శించారు. ప్రజలకు కాలుష్యం లేని నీళ్లు, గాలి అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ విషయంలో విపక్షాలు మంచి సలహాలు ఇస్తే స్వీకరిస్తామన్న మంత్రి, రాజకీయాలు చేయొద్దని సూచించారు.

# చండీగఢ్‌లా హైదరాబాద్ అభివృద్ధి

## -మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ

చండీగఢ్ మాదిరిగా హైదరాబాద్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మంగళవారం శాసనమండలిలో ఫోర్ట్ సిటీ ఏర్పాటు ప్రతిపాదనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. శంషాబాద్ విమానాశ్రయం ఓఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్)ను కేంద్రంగా చేసుకుని పట్టణీకరణ వేగంగా జరుగుతోందనీ ఈ నేపథ్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ప్రత్యేక నగరాన్ని అన్ని హంగులతో నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా ఈ ఫ్యూచర్ సిటీని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. ఈ ఫ్యూచర్ సిటీ పరిధి రంగారెడ్డి జిల్లాకు చెందిన 7 మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాల పరిధిలోని 770 చ.కి.మీల విస్తీర్ణంలో ఉంటుందని వెల్లడించారు.

# ఛావా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు

-చరిత్ర తెలుసుకోవడంతో ఔరంగజేబుపై ఆక్రోశం

-మహారాష్ట్ర అల్లర్లపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్



**ముంబై,** ప్రజా స్వేచ్ఛ

నాగ్‌పూర్ అల్లర్ల, హింస నేపథ్యంలో మహారాష్ట్ర అసెంబ్లీలో 'ఛావా' సినిమాపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరాఠా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్ర తెరపైకి వచ్చిందని, ఇది మొఘల్ పాలకుడు ఔరంగజేబుపై ఆగ్రహాన్ని రేకెత్తించిందని ఆయన అన్నారు. సోమవారం రాత్రి నాగ్‌పూర్‌లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో అసెంబ్లీలో మాట్లాడుతూ, ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఛావా సినిమాను తాను నిందించాలని అనుకోవడం లేదని, ఛావా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రను ప్రజల ముందుకు తీసుకువచ్చిందని, దీంతో ప్రజల మనోభావాలు రగిలిపోయాయని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఔరంగజేబుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, శాంతిభద్రతలను కాపాడుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఓపికతో ఉండాలని, ఎవరైనా అల్లర్లు చేస్తే కులం, మతం అనే తేడా లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విక్కీ కౌశల్ లీడ్‌రోల్‌లో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన బాలీవుడ్ సినిమా 'ఛావా' సంచలనం క్రియేట్ చేసింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం రికార్డ్ కలెక్షన్లను రాబట్టింది. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకి, మరాఠా రాజ్యాధినేతకు జరిగిన యుద్ధాలు, వెన్నుపోటును ఈ సినిమాలో చూపించారు. 40 రోజులకు పైగా శంభాజీని హింసించిన సన్నివేశాలు ప్రేక్షకుల చేత కంటతడి పెట్టించాయి. ఈ సినిమా తర్వాత నుంచి మహారాష్ట్రలోని ప్రస్తుతం ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉన్న ఔరంగాజేబు సమాధిని తొలగించాలని డిమాండ్లు వస్తున్నాయి. మహారాష్ట్ర నుండి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నిరసన నిర్వహించిన కొన్ని గంటల తర్వాత హింస చెలరేగింది. మతపరమైన పవిత్ర వ్యాఖ్యలు ఉన్న వస్త్రాన్ని తగులబెట్టారనే పుకార్లు రావడంతో, ముస్లింమూక దాడులకు పాల్పడింది. నిర్దిష్ట వర్గానికి చెందిన ఇళ్లను, వారి వాహనాలను లక్ష్యంగా చేసుకుంటూ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్ని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు– డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే ముందస్తు కుట్రతో చేసిన దాడులుగా అభివర్ణించారు.

# ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం

## అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం కీలక భేటీ





**న్యూఢిల్లీ,** ప్రజా స్వేచ్ఛ

ఓటరు జాబితాల తయారీలో అక్రమాలు జరిగాయంటూ విపక్షాలు తీవ్రస్థాయితో విమర్శిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానంపై కీలక ప్రకటన చేసింది. ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం–1950, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఈ అనుసంధాన పక్రియ చేపట్టనున్నట్లు– తెలిపింది. ఇందుకోసం యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ– ఆఫ్ ఇండియా, ఈసీ సాంకేతిక నిపుణుల మధ్య త్వరలోనే చర్చలు ప్రారంభం అవుతాయని ఓ ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బిర్ సింగ్ సందు, వివేక్ జోషీలు మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేచర్ కార్యదర్శి, ఎలక్ట్రానిక్స్, ఐటీ– శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవోతో పాటు– ఈసీ సాంకేతిక నిపుణులతో సమావేశమై చర్చించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం.. భారతీయ పౌరులకు మాత్రమే ఓటు– హక్కు ఉంటు–ంది. అయితే, ఆధార్ కేవలం వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారించగలిగే పత్రం. అందువల్ల ఓటర్ల గుర్తింపు కార్డు (ఊఒఈ)ని ఆధార్‌తో అనుసంధానించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం–1950లోని సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనలు, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చేయాలని ఈ భేటీ–లో నిర్ణయించారు. ఇందులో భాగంగా యూఐడీఏ, ఈసీ –టె–క్నికల్ నిపుణుల మధ్య చర్చలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది.

# 44 ఏళ్ల క్రితం దళితుల ఊచకోతలో కిలక తీర్పు

-ముగ్గురికి మరణశిక్ష విధించిన జిల్లా కోర్టు




**లక్నో** ప్రజా స్వేచ్ఛ

దాదాపు 44 ఏళ్ల క్రితం జరిగిన 24 మంది దళితుల ఊచకోత కేసులో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ క్రమంలో ముగ్గురికి మరణశిక్ష పడింది. ఈ కేసులో ముగ్గురు నిందితులకు జిల్లా కోర్టు మరణశిక్ష విధించింది. 1981 నవంబర్ 18న దేహులిలో జరిగిన ఈ ఘోర ఘటనలో మొత్తం 24 మంది దళితులు హత్యకు గురయ్యారు. మరణించిన వారిలో ఆరు నెలల, రెండు సంవత్సరాల వయస్సున్న పిల్లలు కూడా ఉన్నారు. ఈ హత్య కేసులో 17 మంది నిందితులుగా ఉన్నారు. అయితే వీరిలో 14 మంది మరణించారు. తాజాగా ఈ కేసు విచారణ జరిపిన కోర్టు రామ్‌సేవక్ (70), కప్తాన్ సింగ్ (60), రాంపాల్ (60) అనే ముగ్గురు నిందితులను దోషిగా తేల్చి, వారికి మరణశిక్షను విధించింది. ఈ శిక్ష మాత్రమే కాదు, కోర్టు అదనంగా రూ.50,000 జరిమానా కూడా విధించింది. 1981 నవంబర్ 18న, ఉత్తరప్రదేశ్ దేహులి గ్రామంలో నిందితులు పోలీసు యూనిఫాంలో ఉండగా, దళితులను బందిపోట్లుగా మార్చి విచక్షణ రహితంగా కాల్పులు జరిపారు. వీరిలో 17 మంది పోలీసు యూనిఫాంలో ఉన్న వారే పాలుపంచుకున్నారు. దీనిపై న్యాయవాది రోహిత్ శుక్లా మాట్లాడుతూ, ఈ ఘటన ఒక చారిత్రక మరణహోమంలా ఉందని పేర్కొన్నారు. దేహులిలో దళితులు వ్యవసాయ పనులకు సంబంధించిన పనులు చేసుకునే వారు. వారి జీవనం సాదాసీదాగా సాగిపోతుండగా, ఈ ఘటన జరగడం నేరమైన చర్యగా పేర్కొన్నారు. ఈ ఘటన కేవలం హత్యగా కాకుండా, ఒక సామాజిక హింసగా కూడా నిలిచిందన్నారు న్యాయవాది. నిందితుల మొత్తం 17 మందిలో, 14 మంది ఇప్పటికే మరణించినట్లు– తెలిపిన కోర్టు, మిగిలిన ముగ్గురికి మాత్రం మరణశిక్ష విధించారు. ఈ దళిత హత్యా కేసులో ప్రతి ఒక్కరి పాత్ర కూడా వివిధ కోణాలలో చర్చకు వస్తోంది. దేహులిలో జరిగిన ఈ ఘోర ఘటన తీర్పు ఆలస్యంగా వచ్చినా కూడా చివరకు న్యాయం జరిగిందని పలువురు అంటు–న్నారు. ఈ కేసులో 1981నాటి హత్యలపై 302 (హ), 307 (హత్యాయత్నం), 396 (దోపిడీతో హ) సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

# యాదగిరిగుట్టకు ధర్మకర్తల మండలి

## 18మంది సభ్యులతో బోర్డు ఏర్పాటు

## అసెంబ్లీలో మంత్రి కొండా సురేఖ వెల్లడి



**హైదరాబాద్,** ప్రజా స్వేచ్ఛ

యాదగిరిగుట్ట ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏర్పాటు– చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. 18 మంది సభ్యులతో వైటీ–డీ బోర్డు ఉంటుందని చెప్పారు. బోర్డు పదవీకాలం రెండు సంవత్సరాలుగా నిర్ణయించామని, బోర్డు ఛైర్మన్, సభ్యులకు ఎలాంటి జీత భత్యాలు ఉండవన్నారు. వైటీడీ బోర్డు కూడా విద్యా సంస్థలను స్థాపించవచ్చు, నిర్వహించవచ్చన్నారు. దీనికి ఆ స్వేచ్ఛ ఉంటుందన్నారు. యాదగిరిగుట్టలో ఆధ్యాత్మిక, వేద విద్యా సంస్థలను స్థాపించవచ్చని కూడా అన్నారు. వైటీడీకి బడ్జెట్ ఆమోదం ప్రభుత్వం ద్వారానే జరుగుతుంది. ఐఏఎస్ అధికారి ఈవోగా ఉంటారు. గతంలో యాదగిరిగుట్టలో భక్తులకు సరైన వసతులు లేవు. ఈ ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి వసతులు కల్పించింది. ఇంకా మెరుగు పరిచేందుకే యాదగిరిగుట్ట పాలక మండలి ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. సమర్థమైన పాలక మండలిని నియమించి యాదగిరిగుట్ట క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేస్తాం. ఏడాదికి రూ.100 కోట్ల ఆదాయం వచ్చే ఆలయాలన్నీ దేవాదాయశాఖ పరిధిలోకి వస్తాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# సునీత విజయాల పట్ల భారత్ గర్విస్తోంది

(మొదటి తరువాయి)

సునీత సాధించిన విజయాల పట్ల 140 కోట్లమంది భారతీయులు గర్వంగా ఉన్నారని పేర్కొన్నారు. యూఎస్ పర్యటనకు వెళ్లినప్పుడు.. మీ గురించి అడిగి తెలుసుకున్నాను. మీరు వేలాది కి.మీ.దూరంలో ఉన్నప్పటికీ.. మా హృదయాలకు దగ్గరగా ఉన్నారు. మీ అంతరిక్షయాత్ర విజయం సాధించాలని మేమంతా కోరుకుంటున్నాం. మీరు తిరిగి వచ్చిన తర్వాత మిమ్మల్ని భారత్‌లో చూసేందుకు ఎదురుచూస్తున్నాం. తన కుమార్తెలకు ఆతిథ్యం ఇవ్వడం పట్ల భారత్ సంతోషంగా ఉంటుందని మోదీ తన లేఖలో పేర్కొన్నారు. మార్చి ఒకటిన రాసిన లేఖను కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఈ లేఖ పట్ల సునీత సంతోషం వ్యక్తంచేశారు. దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సునీతా విలియమ్స్, వ్యోమగామి బుచ్ విల్మోర్, మరో ఇద్దరు ఆస్ట్రోనాట్‌లతో కలిసి వారు భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.27 గంటలకు పుడమికి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించిన విషయం తెలిసిందే. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ వ్యోమనౌక 'స్టార్‌లైనర్'లో సునీత, విల్మోర్‌లు ఐఎస్-ఎస్‌కు చేరుకున్నారు. వారం రోజులకే తిరిగి భూమిని చేరుకోవాల్సి ఉంది. అయితే, స్టార్‌లైనర్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వ్యోమగాములు లేకుండానే అది భూమికి తిరిగొచ్చింది. నాటినుంచి సునీత, విల్మోర్‌లు ఐఎస్ఎస్‌లోనే చిక్కుకుపోయారు. ఎట్టకేలకు వీరిరువురు తిరిగి భూమికి వస్తున్నారు. బుధవారం తెల్లావరుజామున వీళ్లు భూమ్మీదకు రానున్నారు. ఈ సందర్భంగా సునీత విలియమ్స్‌కు ప్రధాని నరేంద్ర మోదీ లేఖ రాశారు. సునీత విలియమ్స్ సురక్షితంగా భూమ్మీదకు రావాలని మొత్తం ప్రపంచం ఎదురుచూస్తోందని..మోదీ పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం బాగుండాలని దేశ ప్రజలు ప్రార్థిస్తున్నారని అన్నారు. తను అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ట్రంప్‌ని కలిసినా.. లేదా బైడన్‌ని కలిసినా.. ఆమె ఆరోగ్యం గురించి విచారించినట్లు పేర్కొన్నారు. 140 కోట్ల భారతీయులు ఆమె సాధించిన ఘనతకు గర్వపడుతున్నారని తెలిపారు. ఆమె భర్త మైఖెల్ విలియమ్స్‌కి సునీతతో పాటు బుచ్ విల్‌మోర్‌కి కూడా ఆయన బెస్ట్ విషెస్ తెలియజేశారు.

# కమీషన్ల మీదనే కాంగ్రెస్ దృష్టి

(మొదటి తరువాయి)

పేదల ఇండ్లపై పగబట్టిందని విరుచుకుపడ్డారు కేటీఆర్. ఫార్మాసిటీ పేరుతో భూముల చెర.. ఫోర్త్ సిటీ పేరుతో సీఎం కుటుంబ రియల్ వ్యాపారం చేస్తుందని ఆరోపించారు. ట్రిపుల్ ఆర్ పేరుతో పేదల భూముల ఆక్రమించుకుంటుందన్నారు. పేదలపై ప్రతాపం చూపిస్తూ.. పెద్దలతో ఒప్పందాలు కుదుర్చుకుంటుందన్నారు. నాడు మద్యం వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి.. నేడు మద్యం ముద్దు అంటున్నారని పేర్కొన్నారు. ధరల సవరణ పేరుతో, కొత్త బ్రాండ్ల పేరుతో అక్రమ ఒప్పందాలు చేసుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి.. వాటిపై ప్రశ్నించిన వారిని జైలుకు పంపిస్తున్నారని తెలిపారు. రైతుభరోసా రాదు.. రుణమాఫీ కాదు.. పంటలు కొనుగోలు చేయరు.. రూ.500 క్వింటాలు ధాన్యానికి బోనస్ బోగస్ అయింది.. తులం బంగారం ఇయ్యరు.. ఉద్యోగాలు వేయరు.. ఉద్యోగులకు పీఆర్సీ రాదు, డీఏలు ఇవ్వరు అని కేటీఆర్ మండిపడ్డారు. సత్యం వధ.. ధర్మం చెర బట్టిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో దేశానికే దిక్సూచిగా ఎదిగిన తెలంగాణను.. 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధం పాతాళానికి తీసుకెళ్లారు. ఆర్థికశక్తిగా ఎదిగిన తెలంగాణను ఆగం చేసి బీద అరుపులు అరుస్తున్నారు. ఇది పాలన కాదు పీడన.. ఇది సర్కారు కాదు సర్కస్ కంపెనీ అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో రైతన్నలను వెంటాడుతున్న కష్టాలు కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ.25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

(మొదటి తరువాయి)

చేసింది కాంగ్రెస్ పార్టీ. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరిగింది. దశాబ్దాలుగా సాగిన పోరాటంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ- వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. వెంటనే ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించాం. మంత్రివర్గ ఉపసంఘం సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ నియమించాం. కమిషన్.. ప్రజల నుంచి 8,681 ప్రతిపాదనలు స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉప కులాలను 3 గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫార్సులు చేసిందని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. ఇక, ఎస్సీ వర్గీకరణ బిల్లుపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ' స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితులకు అండగా ఉంటోంది. దశాబ్ధాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం జరుగుతోంది. ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నేను ముఖ్యమంత్రిగా ఉండగానే సమస్య పరిష్కారం కావటం సంతోషం' అని అన్నారు. బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో.. ఎస్సీ సామాజిక వర్గ ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ షమీమ్ అక్తర్ ఏక సభ్య కమిషన్ సిఫార్సు చేసిన ప్రకారమే 3 గ్రూపులతో ఎస్సీ వర్గీకరణ బిల్లును రూపొందించింది. ఎస్సీల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ 1లో చేర్చారు. మొత్తం జనాభాలో వీరి జనాభా 3.288గా ఉంది. వీరికి 1 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. మధ్యస్థంగా లబ్ధిపొందిన 18 కులాలను గ్రూప్ 2లో చేర్చారు. వీరి జనాభా 62.748గా ఉంది. వీరికి 9శాతం రిజర్వేషన్ కల్పించారు. కాస్త మెరుగైన ప్రయోజనాలు పొందిన 26 కులాలను గ్రూప్ 3లో వేశారు. వీరి జనాభా 33.963గా ఉంది. వీరికి 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఏ,బీ,సీ,డీ, కేటగిరీలుగా ఎస్సీ వర్గీకరణను చేసే అవకాశం లేదని కమిషన్ స్పష్టం చేసింది. ప్రభుత్వం.. కమిషన్ సిఫార్సుతో పాటు-ఎపిరికల్ డేటాను దృష్టిలో పెట్టు-కుని న్యాయపర చిక్కులు రాకుండా ఉండేలా బిల్లును సిద్ధం చేసింది. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1,38,78,078. వీరిలో మాదిగలు 67,02,609 ఉండగా.. మాలలు 55,70,244 మంది ఉన్నారు. ఈ లెక్కల ప్రకారం మాలల జనాభా కంటే మాదిగల జనాభా 11.3 లక్షలు ఎక్కువ. ఎస్సీల్లో కేవలం ఈ రెండు కులాల జనాభానే 80 శాతం వరకు ఉంటు-దని ఓ అంచనా. అందరికీ కలిపి 15 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. ఈ మొత్తం కోటాలో మాలలే ఎక్కువ లాభం పొందుతున్నారనే గొడవ దశాబ్దాల క్రితమే మొదలైంది. 1972 నుంచి మాదిగ వర్గానికి చెందిన నేతలు ముఖ్యమంత్రుల్ని కలుస్తూ వినతి పత్రాలు ఇస్తూ వచ్చారు. మంద క్రిష్ణ మాదిగ కూడా దీనిపై ఎప్పటినుంచో మాట్లాడుతున్నారు..' 1996 నాటికి మాదిగలు 18 వేల ఉద్యోగాల్లో ఉండగా, వాటిలో 80-90 శాతం నాల్గో తరగతి ఉద్యోగాలే. మరోవైపు, మాలలు అన్ని రకాలవీ కలిపి 72 వేల ఉద్యోగాల్లో ఉన్నారని అన్నారు.

# భూములు తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పు

(మొదటి తరువాయి)

కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. ఆంధ్ర జలదోపిడీ కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు.

# నేడు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

(మొదటి తరువాయి)

బడ్జెట్‌కు ఆమోదం తెలుపనుంది. అనంతరం బడ్జెట్ కాపీలతో భట్టి విక్రమార్క అసెంబ్లీకి చేరుకోనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది రెండో బడ్జెట్ కావడం విశేషం. బడ్జెట్‌లో ఎలాంటి నిర్ణయాలు ఉండబోతున్నాయని రాష్ట్ర ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఏ పథకానికి ఏ మేరకు కేటాయింపులు ఇవ్వబోతున్నదనేది ఆసక్తిగా మారింది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలో కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఐఎస్ఎస్‌ను వీడిన సునీతా విలియమ్స్..

(మొదటి తరువాయి)

అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్‌లోకి వ్యోమగాములు చేరుకున్నారు. అనంతరం ఈ వ్యోమనౌక అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయి భూమికి తిరిగి బయల్దేరింది. బుధవారం తెల్లవారుజామున 3:27 గంటలకు ఫ్లోరిడా తీరంలోని సముద్ర జలాల్లో స్పేస్‌ఎక్స్ క్యాప్సూల్ దిగుతుంది. భూమ్మీదకు వచ్చే ముందు ఐఎస్ఎస్‌లో వ్యోమగాములంతా ఫొటోలు తీసుకుంటూ సందడి చేశారు. ఇక స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ ఐఎస్ఎస్‌ను వీడే అన్‌డాకింగ్ దృశ్యాలను అమెరికా అంతరిక్ష కేంద్రం నాసా ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది.

# బీసీల లెక్కలు తీసి దాసుకోలే

(మొదటి తరువాయి)

50 శాతానికి మించి రిజర్వేషన్ల పెంపు కుదరదని సుప్రీంకోర్టు చెప్పలేదని సీఎం అన్నారు. కుల గణనలో తీసిన లెక్కలు అడిగిందని అన్నారు ఇందు కోసం తాము ఎనిమిది పేజీల సెల్ఫ్ డిక్లరేషన్ సిద్ధం చేశామని చెప్పారు. బీసీ వర్గాలు ఓట్లు వేయడం వల్లే తాము అధికారంలోకి వచ్చామని వివరించారు.కూలగణన చేసి పూర్తిచేసిన ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డే గా ప్రకటించామని సీఎం తెలిపారు. బీసీ కులగణన పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సీనియర్ మంత్రైన ఉత్తమ్ రెడ్డి చైర్మన్ గా, మంత్రి పొన్నం మెంబర్ గా నియమించామని చెప్పారు. అధికారులతో పని చేయించే నేత కావాలనే ఉత్తంకుమార్ రెడ్డి ని చైర్మన్ గా నియమించినట్లు చెప్పారు. డెడికేషన్ కమిషన్ వద్దని అధికారులు చెబితే తాను ఒప్పుకోలేదని బీసీ సామాజిక వర్గానికి చెందిన వెంకటేశ్వరరావును చైర్మన్ గా నియమించినట్టు చెప్పారు. ఈనెల 22న ఢిల్లీలో జరిగే బీసీ సంఘాల మీటింగ్ కు గాంధీ వచ్చేలా ప్రయత్నం చేస్తానని సీఎం చెప్పారు. హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్లేందుకు ఒక రైలు ఏర్పాటు చేద్దామని, అన్నారు.ఆ బాధ్యతను పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రిజర్వేషన్లు పెంపు జనగణన లో కులగనన చేయాలని ప్రధాన డిమాండ్ పెట్టాలని అన్నారు. మనం ఒత్తిడి చేయకుంటే బిజెపి సర్కారు కులగనన చేపట్టబోధని అన్నారు. బీసీ కూలగనన కార్యాచరనలో పెట్టేలా చేసిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి అభినందన సభ ఏర్పాటు చేయాలని కోరారు. అది సూర్యపేట నా. పరేడ్ గ్రౌండా అనేది డిసైడ్ చేయాలని బీసీ సంఘాల నేతలకు చెప్పారు.

# చిన్నచిన్న కేసుల్లో బెయిల్ నిరాకరణలు

(మొదటి తరువాయి)

రాజ్యంలా పని చేయకూడదు. ఇక్కడ నిజాలతో సంబంధం లేకుండా చట్టం అమలుచేసే సంస్థలు కొందరు వ్యక్తులను నిర్భందించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తారు. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్ల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోందని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి బెంచ్ బెయిల్ మంజూరుచేసింది. దర్యాప్తు పూర్తయి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి.

# పదేళ్లుగా దేవాదుల నిర్లక్ష్యం

(మొదటి తరువాయి)

లో భాగంగా నిర్మించిన మోటార్లను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి ఆన్ చేశారు. ఒక మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి.. గత ప్రభుత్వం కమిషన్ల కోసమే తాపత్రయపడింది కానీ.. ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు. సాగునీటి సమస్యకు గత ప్రభుత్వమే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ పేరుతో 39 వేల కోట్లు- ఖర్చు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాధానం చెప్పాల్సి ఉంటది కాబట్టే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదన్నారు. చర్చ లేనిరోజునే కేసీఆర్ అసెంబ్లీకి వస్తారని ఎద్దేవా వేశారు పొంగులేటి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అసెంబ్లీని ఫేజ్ చేసే దమ్ములేదు.. అందుకే చర్చ లేని సమయంలో.. బడ్జెట్ చదివే సమయంలో అసెంబ్లీకి వచ్చిపోతున్నారని మండిపడ్డారు. ఇవాళ రాష్ట్రంలో ఉన్న నీటి ఎద్దడికి కారణం కేసీఆరే.. కేసీఆర్ ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసింది.. కమిషన్ల కోసం శిలా ఫలకాల కోసమే కొత్త ప్రాజెక్టులు తెచ్చారు.. దేవాదులను నిర్లక్ష్యం చేశారు ఆరోపించారు. ఇక, ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనుకున్న దాని కంటే రైతులు ఎక్కువ సాగు చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రైతుల పంటల ఎండిపోకుండా కాపాడే ప్రయత్నం చేస్తున్నాం.. బడ్జెట్ సమావేశాల కంటే రైతుల సమస్యలే ముఖ్యమని వచ్చాం.. ఎంత పొద్దుపోయినా పంపు ఆన్ చేసి వెళతాం.. నాటి ప్రభుత్వం దేవాదుల పూర్తి చేసి ఉంట్గే ÷తులకు ఈ స్థితి వచ్చేది కాదు అన్నారు. ఇక, అంచనా వ్యయం పెరగడానికి కూడా కేసీఆర్ నిర్లక్ష్యమే కారణం.. తాగునీరు, సాగునీరు సమస్యకు గత కేసీఆర్ సర్కారే కారణమని ఆరోపించారు. ఒక లిప్టుతో ఆపరేట్ చేసినా 60-70 వేల ఎకరాల ఆయకట్టు-కు ప్రయోజనం చేకూరేది.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. దేవాదుల ఆయకట్టుకు నీరందించడం సంతోషంగా ఉందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. స్టేషన్ ఘన్ పూర్, జనగామ,పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లోని ఆయకట్టుకు నీరందుతుందన్నారు. గత పదేళ్లుగా దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని విమర్శించారు.

## సంపాదకీయం

# సమస్యలపై స్పష్టత లేని విపక్షాలు !

పార్లమెంట్ సమావేశాల్లో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ సాగడం లేదు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఘోరంగా విఫలం అవుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చకు తేవడంలో ఆ పార్టీ గత కొంత కాలంగా పార్లమెంటులో విఫలం అవుతోంది. ఎంతసేపు కేవలం బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందే తప్ప..సమస్యలను ఆధారంగా చేసుకుని బిజెపిని విమర్శలు చేయడం లేదు. పార్లమెంట్ ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిల మధ్య వ్యక్తిగత ఎజెండాగా మారింది. మిగతా విపక్షాలు కూడా అలాగే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో గతంలో చక్కటి చర్చ జరిగేది. ప్రభుత్వం కూడా చర్చలకు అవకాశం ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. సాదాసీదాగా పార్లమెంట్ సమావేశాలు సాగుతు న్నాయి. ఏ పార్టీ ఎజెండా దానికి ఉంది. దాని ప్రాకరమే సాగుతున్నారు. డిఎంకె హిందీవ్యతిరేకత, డీలిమిటేషన్‌పై పోరాడుతోంది. ఆ అంశాలను ప్రస్తావించి హడావిడి చేసింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఈ పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ పోతున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించు కోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. యోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బ తీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు జిఎస్‌టి వల్ల కలిగిన విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోలేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. పండించిన పంటలను అమ్ముకునే పరిస్థితి లేదు. బలమైన మార్కెటింగ్ వ్యవస్థ లేకుండా పోయింది. ఇందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పత్తి, మిర్చి, పసుపు,వరి పండించిన రైతులే నిదర్శనం. వ్యవసాయానుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి ఉంటే నిరుద్యోగాన్ని తగ్గించుకునే అవకాశం ఉంది. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టడం తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. పాలనలో కొత్త ఒరవడి తీసుకుని వచ్చి,ప్రజలకు ఆసరాగా అండగా, దేశానికి మంచి చేసేలా చేస్తారని మోడీని నమ్మిన ప్రజలు ఇప్పుడు చేష్టలు ఉడిగి చూస్తున్నారు. దీనిపై బిజెపి పెద్దలు ఆత్మవిమర్శ చేసుకుంటే పార్టీకి, దేశానికి మంచిది. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి కారణంగా మొన్నటి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీసిందని చాలా మంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. స్వతంత్ర సంస్థల నోరుకట్టేసి, ప్రభుత్వ సంస్థల నివేదికలను దాచేసి, ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారనుకోవడం అవివేకం. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. నిజంగానే ఇదే సాకారం కావాలంటే స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. పంటల కొనుగోలుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పడాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. చైనా ఈ రకమైన విజయాలతోనే ఆర్థికంగా విజయం సాధించిందని వేరుగా చెప్పనక్కరలేదు.

# ద్రవిడవాదానికి అనుగుణంగానే హిందీపై విషం!



హిందీ ఆధిపత్యం దేశ భవితవ్యానికి చేటు' అంటూ మార్చి 4వ తేదీన వీర్ సంఘ్వి రాసిన వ్యాసం అసంబద్ధంగా ఉంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ హిందీ భాషపై విషం కక్కుతూ%-% హిందీ భాష భారతదేశంలోని 19 స్థానిక భాషలను మింగేసిందనీ, తమిళనాడులో హిందీ భాష పెత్తనాన్ని అడ్డుకుంటామనీ, అందుకు భారతదేశంలోని ప్రజలందరూ సహకరించాలనీ సామాజిక మధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ గురించి వీర్ సంఘ్వి అతిశయోక్తులతో స్పందించారు. దేశీయ భాష అయిన హిందీని వ్యతిరేకించడం ద్రవిడ రాజకీయాల్లో ఒక భాగం. రాజకీయాలపై తమ పార్టీలకు పట్టు తప్పుతుందనే అనుమానం వచ్చిన వెంటనే హిందీ భాష పెత్తనం, ఉత్తరాది ప్రభావం, సనాతన భారతీయ సంస్కృతి మౌఢ్యం అంటూ కట్టుకథలతో తమిళ ప్రజలలో భాషా ఉన్మాదాన్ని రెచ్చగొడుతుంటారు. హిందీ భాషపై ద్వేషం ఆ రాష్ట్రంలో 1937 నుండి జరుగుతున్న తంతే! 1965లో హిందీ భాషపై వ్యతిరేక ఉద్యమం హింసాత్మకంగా మారటంతో, కేంద్ర ప్రభుత్వం పారా మిలిటరీ దళాలను దింపి ఉద్యమాన్ని అణచివేసే ప్రక్రియలో, పెద్ద సంఖ్యలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం అయ్యాయి. ఈ విషయాన్ని దాచిపెట్టడం ఎందుకు? ఉద్యమాన్ని లేవదీసిన రామస్వామి పెరియార్, ఆయన శిష్యులైన కరుణానిధి, అన్నా దొరై తమిళ రాజకీయాలలో తిరుగులేని నాయకులైనారు. బలిదానం సామాన్య ప్రజలది.బ్రిటిష్ పాలకులు భారతదేశంలో తమ పరిపాలనను స్థిరీకరించుకోవడం కోసం భారతీయులను కులాల వారీగా, భాషల వారీగా, ప్రాంతాల వారీగా విభజించడంలో భాగంగా ఉత్తర భారతీయులు ఆర్య జాతికి చెందిన వారని, దక్షిణ భారతదేశం లోని ప్రజలు, ముఖ్యంగా తమిళులు, ద్రావిడ సంస్కృతికి చెందిన వారనీ, వీరు భారతీయ సంస్కృతిలో భాగం కాదనీ, హిందీ ఆర్యుల భాష ఐన సంస్కృతం నుండి పుట్టిందనీ ఒక కట్టు కథల సిద్ధాంతాన్ని అల్లి, దానిని భారతీయుల మనసుల్లోకి బలంగా ఎక్కించారు. ఆర్య ద్రావిడ సిద్ధాంత భావజాలాన్ని తమిళనాడులోని జస్టిస్ పార్టీ బాగా ప్రచారం చేసింది. కాంగ్రెస్ సంస్థ నడిపే స్వాతంత్ర్య ఉద్యమాన్ని ఈ పార్టీ వ్యతిరేకించిన విషయం నేటి యువకుల్లో చాలామందికి తెలియదు. జస్టిస్ పార్టీ మరో రూపమే ద్రవిడ మున్నేట్ర కగజం. తమిళుల విఘటన వాదాన్ని తమిళనాడులోని జాతీయవాద నాయకులు వ్యతిరేకిస్తూ వచ్చారు. ఈ విషయం వ్యాసకర్తకు తెలియదేమో! లోక్‌సభ స్థానాల పునర్విభజన విషయంలో తమిళనాడుకు అన్యాయం జరిగిపోతుందన్న స్టాలిన్, మోదీ ప్రభుత్వ వ్యతిరేకుల వాదనలలో పసలేదు. ప్రస్తుతం తమిళనాడుకి 39 లోక్‌సభ సీట్లు ఉంటే ఉత్తరప్రదేశ్‌కు 80సీట్లు ఉన్నాయి. ఈ సీట్ల కేటాయింపు బీజేపీ ప్రభుత్వం చేసింది కాదు. ఇక ఉత్తరాది వారు జనాభాను కంట్రోల్ చేయలేదనీ, దక్షిణాది రాష్ట్రాలు జనాభాను కంట్రోల్ చేసినందుకు శిక్షకు గురి అవుతున్నాయనీ చేసే వాదనలు అర్థరహితం. ఈ వాదనలన్నీ బీజేపీ అధికార ప్రాబల్యాన్ని దెబ్బిపొడవడానికే! ఈ దేశంలోని మెజార్టీ ప్రజలు మాట్లాడే హిందీ భాషను ఒక కొత్త భాష అని పేర్కొనడం, హిందీని సంస్కృతమయం చేశారని చెప్పడంలో వ్యాసకర్త గందరగోళానికి గురయ్యాడు. ఈయన ఆర్య ద్రావిడ వాదాన్ని బాగా తలకెక్కించుకున్నట్లు స్పష్టమైంది. హిందీ భాషను దక్షిణాది వారిపై రుద్దడానికి ప్రయత్నిస్తున్న వారి గురించి వాపోతూనే, కొంతమంది ఉత్తరాది వారి సంకుచిత భావజాలాల వల్ల హిందీ భాష దేశ ప్రజల దగ్గరికి చేరలేదని వాదన చేయడంలో ఔచిత్యం ఏమిటి? హిందీ భాషకు సంబంధించిన విషయాన్ని ప్రస్తావించడానికి స్వాతంత్ర సమరయోధుడు వీర సావర్కర్ ప్రస్తావన ఎందుకు? ఈ దేశ ప్రజలను ప్రాంతాల వారీగా, మతాల వారీగా, భాషల వారీగా, వర్గాల వారీగా విభజించి అధికారంలో కొనసాగాలనే దురాలోచన ఎక్కువ ప్రాంతీయ పార్టీల నాయకులకు ఉంటుంది. దేశ ప్రజలను సమైక్యంగా ఉంచాలన్న విషయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల ఆలోచనలలో పెద్ద తేడా లేదు. 1937 నుండి 1967 వరకు ద్రావిడ వాద రాజకీయ నాయకులు కాంగ్రెస్‌ను ఆడిపోసుకుని, ఆ రాష్ట్రంలో ఆ పార్టీకి ఉనికి లేకుండా చేశారు. 2024 ఎన్నికలలో తమిళనాడులో బీజేపీ 16శాతం ఓట్లను సాధించింది. ఈ విషయం తమిళ భాషా వాద రాజకీయ నాయకులకు గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. అందుకే బీజేపీకి వ్యతిరేకంగా భాషోద్యమాన్ని లేవదీస్తున్నారు. 1986లో దేశమంతా నవోదయ విద్యాలయం ఏర్పాటు చేస్తే -తమిళనాడులో ద్రావిడ వాద రాజకీయ నాయకులు వాటి ఏర్పాటును అడ్డుకున్నారు. దేశంలో ఈ విద్యాలయాలు లేని రాష్ట్రం ఒక్క తమిళనాడే. భాష పేరుతో ప్రజలను రాజకీయాల చుట్టూ తిప్పుకోవడం తమిళ నాయకులకు అలవాటే! దేశ సమైక్యత సమగ్రతల విషయంలో ఏకాభిప్రాయంతో ఉండే ప్రజలు తమిళనాడులో సైతం ఉన్నారు. ఈ ప్రజా సమూహమే ఈ ద్రవిడవాద రాజకీయ నాయకుల దుర్నీతికి అడ్డుకట్ట వేస్తుంది.

# వర్గీకరణలో 'వాటా'లు సరిచేయాలి!




వర్గీకరణ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయమే అయినప్పటికి జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ నివేదికలో ఉన్న అంశాల మీద ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేయకపోవడం, అమలు చేయాల్సిన అంశాల మీద చర్చించి నిర్దిష్ట నిర్ణయాలను తీసుకోకపోవడం విచారకరం. ఏకసభ్య కమిషన్ నాలుగు ప్రధానమైన సిఫారసులలో క్రిమిలేయర్ ప్రతిపాదనను తిరస్కరించి మిగతా మూడు ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. దీని ప్రకారం గ్రూప్-1, గ్రూప్ -2, గ్రూప్ -3గా ఎస్సీ వర్గీకరణ జరిగింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను మూడు గ్రూపులుగా వర్గీకరించి వాటాలు కేటాయించారు. మొదటి గ్రూప్‌కు అత్యంత వెనుకబడిన షెడ్యూల్డు కులాలుగా, రెండవ గ్రూప్‌కు మధ్యస్థంగా లబ్ధి పొందిన షెడ్యూల్డు కులాలుగా, మూడవ గ్రూప్‌కు మెరుగైన ప్రయోజనాలు పొందిన షెడ్యూల్డు కులాలుగా కమిషన్ పేరు పెట్టింది. ఈ మూడు గ్రూపుల్లో గ్రూప్ -1 కేటగిరీలో 15 కులాలను గుర్తించి వారికి 1శాతం (జనాభా 1,71,625), గ్రూప్ -2లో మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 కులాలను గుర్తించి వారికి 9 శాతం (జనాభా 32,74,377), మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలుగా 26 కులాలను గుర్తించి వారితో గ్రూప్-3 ఏర్పాటు చేసి 5శాతం (జనాభా 17,71,682) రిజర్వేషన్లు కల్పించారు. ఈ నివేదికలో ఒక గ్రూప్‌కు వెనుకబాటుతనం ఆధారంగా, మరొక గ్రూప్‌కు జనాభా ఆధారంగా, మరొక గ్రూప్‌కు ఏ ఆధారం లేకుండా వర్గీకరణ చేశారు. అందువల్ల ఈ మొత్తం వర్గీకరణ ప్రక్రియలో కమిషన్ నిష్పక్షపాత కొలమానాన్ని, సూత్రబద్ధతను ఎంచుకోలేదనేది స్పష్టం.ఎస్సీ వర్గీకరణలో గ్రూప్ -1లో చేర్చబడ్డ 15 కులాలలో ప్రధానంగా మాదిగ అనుబంధ కులాల్కెన బేడ బుడగ జంగం, డక్కలి, మాతంగిలతో పాటు మరికొన్ని కులాలను తీసుకున్నారు. అయితే ఇదే గ్రూపులో మాల అనుబంధ కులాల్కెన మన్నే, పంబాల కులాలను కూడా చేర్చారు. దీనివల్ల గ్రూప్ -1కు కేటాయించబడిన 1శాతం రిజర్వేషన్ కూడా మాల అనుబంధ కులాల్కెన పంబాల, మన్నె కులాలకు చెందేలా కుట్రపూరితమైన వ్యూహ రచన జరిగింది. 1998లోనే మూడవ శ్రేణి అయిన 'సి' గ్రూపులో చేర్చబడ్డ మాల, పంబాల కులాలను నేడు 2025లో అత్యంత వెనుకబడ్డ కులాలుగా గుర్తించి గ్రూప్%-%1లో చేర్చడం అతిపెద్ద తప్పిదం. ఇక రెండో విషయానికొస్తే రిజర్వేషన్లలో మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 కులాలను గుర్తించారు. గ్రూప్ -2లో ఉన్న ఈ కులాలకు రిజర్వేషన్లు కేటాయించడంలో మధ్యస్థమైన సూత్రబద్ధతను ఎంచుకోలేదు. అత్యంత వెనుకబడిన వారికి, అత్యంత అభివృద్ధి చెందినవారికి మధ్యగా ఉన్న ఈ మధ్యస్థ కులాల గ్రూప్‌కు రిజర్వేషన్లు కేటాయింపులు కూడా సగటు మధ్యస్థంగానే ఉండడం ఏ కోణంలో చూసినా న్యాయబద్ధం. కానీ ఆ సగటు మధ్యస్థమైన విధానాన్ని రిజర్వేషన్ల కేటాయింపుల్లో పాటించలేదు. గ్రూప్-2లో ఉన్న మధ్యస్థ కులాలకు 1శాతం రిజర్వేషన్ కేటాయించడానికి 3,63,819 జనాభాను ఆధారంగా తీసుకున్నారు. అదే మెరుగైన ప్రయోజనాలు పొందిన గ్రూప్ -3లో ఉన్న కులాలకు 1శాతం రిజర్వేషన్ కేటాయించడానికి 3,54,336 జనాభాను ఆధారంగా తీసుకున్నారు. ఇక్కడ రెండింటికి మధ్య వ్యత్యాసం దాదాపు 10 వేల జనాభా. న్యాయబద్ధంగా అయితే మెరుగైన కులాలకు రిజర్వేషన్ కేటాయించడానికి ఎక్కువ జనాభాను, మధ్యస్థంగా లబ్ధి పొందిన కులాలకు రిజర్వేషన్ కేటాయించడానికి తక్కువ జనాభాను పరిగణనలోకి తీసుకోవాలి. దీనికి విరుద్ధంగా మెరుగైన ప్రయోజనాలు పొందిన కులాలకు తక్కువ జనాభాను (3,54,336), మధ్యస్థంగా ప్రయోజనాలు పొందిన కులాలకు (3,63,819) జనాభాను ఎక్కువగా పరిగణలోకి తీసుకున్నారు. ఇది సహజ న్యాయ సూత్రాలను పూర్తి విరుద్ధచర్య.

గ్రూప్ -3 కేటగిరిలో మాలలతో పాటు మిగతా 25 కులాలను చేర్చి 5శాతం రిజర్వేషన్లు కేటాయించారు. ఇక్కడ ఎస్సీలలో జనాభా ప్రకారం మూడవ అత్యంత జనాభా కలిగి ఉన్న నేతకాని కులానికి మరికొన్ని కులాలను కలిపి ఒక ప్రత్యేకమైన గ్రూపును ఏర్పాటు చేయడానికి అవకాశం, ఆస్కారం ఉన్నాయి. మాల సామాజిక వర్గంతో పోల్చితే ఈ గ్రూపులోని నేతకాని, మహార్, హొలియదాసరి, మాల దాసరి, మితయల్వార్ మొదలగు కులాలు తీవ్ర వెనుకబాటుతనంతో ఉన్నాయి. కానీ కమిషన్ వీరి ఆకాంక్షను పట్టించుకోలేదు. గతంలో మాదిగలతో కలిసి ఉన్న బుడగ జంగం కులానికి 1,11,710 జనాభా ఉందనే కారణంతో ప్రత్యేకంగా వేరు చేసి వారికి తోడుగా మరికొన్ని వెనుకబడిన కులాలను చేర్చి గ్రూప్ -1 ఏర్పాటు చేసి ఒక శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు బుడగజంగం కులం కన్నా ఎక్కువ జనాభా 1,33,072 ఉన్న నేతకాని కులాన్ని మాలల నుండి వేరు చేసి వారికి మరికొన్ని వెనుకబడ్డ కులాలను కలిపి ఒక ప్రత్యేకమైన గ్రూపు చేసి వారికి కూడా ఒక శాతం రిజర్వేషన్ ఎందుకు ఇవ్వలేదు? మాలల్ని ఇంకొన్ని మెరుగైన కులాలను గ్రూప్%-%4గా ఏర్పాటు చేసి వారికి ఎంత శాతం రిజర్వేషన్లు న్యాయబద్ధంగా చెందుతాయో ఆ ప్రకారం కేటాయింపులు చేయాలి. ఈ ప్రకారం గతంలో మాదిరిగా ఎస్సీ వర్గీకరణను నాలుగు గ్రూపులుగా అమలు చేయవచ్చు. మాలల జనాభా, మాల అయ్యవార్‌లతో కలిపి 15,27,143 మాత్రమే. కానీ వీరి రిజర్వేషన్ శాతాన్ని పెంచడం కోసం పక్షపాత దృష్టితో ఆలోచించి నేతకానితో పాటు మరికొన్ని కులాలను కలిపి గ్రూపులు ఏర్పాటు చేశారని నివేదికను బట్టి అర్థమవుతుంది. కమిషన్ సిఫారసుల ప్రకారం ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణలో అనేక లోపాలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాలలకు 6శాతం రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణలో కేటాయించబడ్డాయి. ఇప్పుడు తెలంగాణలోనూ 6శాతం రిజర్వేషన్లు (గ్రూప్-3లో 5శాతం, పంబాల, మన్నె కులాలు ఉన్న గ్రూప్ -1లో 1శాతం మొత్తం 6శాతం) కేటాయించబడ్డాయి. అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జనాభా యూనిట్‌గా తీసుకుంటే 6శాతం రిజర్వేషన్లు లభించాయి. కానీ తెలంగాణ జనాభాను యూనిట్‌గా తీసుకుంటే యథావిధిగా 6శాతం ఎలా కేటాయించబడ్డాయనేది అర్థం కాని అంశం.



# నేడే రాష్ట్ర బడ్జెట్

రాబోయే (2025-26 ) ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం బుధవారం బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈసారి మన పద్దు రూ.3.05 లక్షల కోట్ల నుంచి రూ.3.10 లక్షల కోట్ల వరకు ఉండొచ్చని అంచనా. గతేడాది రూ.2.91 లక్షల కోట్లతో రేవంత్ సర్కార్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆ పద్దు మీద ఒక ఐదు శాతం పెంచి ఈసారి ప్రతిపాదించనున్నారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు రాష్ట్ర మంత్రివర్గం బడ్జెట్ కు ఆమోదముద్ర వేయనుంది. అసెంబ్లీలోని కమిటీ హాలులో క్యాబినెట్ జరగనుంది. అనంతరం ఉదయం 11 గంటలకు శాసనసభ, మండలి ప్రారంభమవుతాయి. ఉదయం 11.02 గంటలకు శాసనసభలో డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క పద్దును ప్రతిపాదించనున్నారు. మండలిలో సభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తారు. గతేడాది కూడా వీరిద్దరే పద్దును ప్రవేశపెట్టారు.

## ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రారంభం
## శాసనసభలో ప్రవేశపెట్టనున్న డిప్యూటీ సీఎం భట్టి
## శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు


హైదరాబాద్‌ప్రజా స్వేచ్ఛ



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభివఅద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని అధికారిక వర్గాలు తెలిపాయి. గత ప్రభుత్వ హయాంలో చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పు, వాటికి వడ్డీలు, కిస్తీలు చెల్లించడం సర్కారుకు తలకు మించిన భారంగా మారింది. ప్రతి నెలా రూ.18 వేల కోట్ల ఆదాయం మాత్రమే ఖజానాకు వస్తోందనీ, దీంతో జీతభత్యాల చెల్లింపులు, కార్యాలయాల నిర్వహణ, సంక్షేమ కార్యక్రమాల అమలు ఇబ్బందికరంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ఇటీవల పలుమార్లు ఆవేదన వెలిబుచ్చిన సంగతి తెలిసిందే. నెలనెలా జీతభత్యాలకు రూ.6,500 కోట్లు, అప్పులు వాటి వడ్డీలకు మరో రూ.6,500 కోట్లు పోగా, మిగిలిన రూ.5,000 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయటం కత్తిమీద సాములా తయారైందంటూ వారు వ్యాఖ్యానించారు. అయితే ఆరు గ్యారంటీల అమలు, మహిళలకు ఆర్థిక సాయం, పింఛన్ల పెంపు, వ్యవసాయ కార్మికులకు ఆర్థిక భరోసా, డిగ్రీ ఆపైన చదివే అమ్మాయిలకు స్కూటీలు, కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం తదితర వాగ్దానాలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంది. వీటిపై ఇప్పటికే ప్రతిపక్షాలతో పాటు ప్రజల నుంచి తీవ్రమైన ఒత్తిడి వస్తోంది. ఈ నేపథ్యంలో బడ్జెట్ కూర్పు ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది. రేవంత్ సర్కారు అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికైనా బడ్జెట్‌లో వివిధ రంగాలకు అధిక మొత్తంలో నిధులు కేటాయించాలంటూ ప్రజా సంఘాలు, మేధావులు కోరుతున్నారు. ప్రాధాన్యతా క్రమంలో కేటాయింపులుండాలంటూ వారు ప్రభుత్వానికి సూచిస్తున్నారు. అయితే ఇటీవల వివిధ శాఖలతో నిర్వహించిన ప్రి బడ్జెట్ సమావేశాల్లో గతం కంటే కేటాయింపులు ఎక్కువగా ఉండబోవంటూ డిప్యూటీ సీఎం పరోక్షంగా తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దుబారాను తగ్గించుకుంటూ, రూపాయి రూపాయి పోగేసుకుంటూ, ఆచితూచీ ఖర్చు పెడుతున్నామంటూ ఆయన మంత్రులకు తెలిపారు. అందువల్ల పరిస్థితిని అర్థం చేసుకుని కేటాయింపులు తగ్గించుకోవాలంటూ సూచించారు. ఈ క్రమంలో గత బడ్డెట్ తో పోలిస్తే భారీ కేటాయింపులు, పెద్ద పెద్ద పద్దులు ఉండబోవని తెలుస్తోంది. 2024-25 బడ్జెట్‌కి ఐదు శాతం పెంచి పద్దును ప్రతిపాదించనున్నారని సమాచారం.

### పెరిగే అవకాశమున్న అంశాలివే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం, మహిళా సంఘాలకు చేయూత, విద్య, వైద్యం, భారీ సాగునీటి పారుదల, రోడ్లు, భవనాలు తదితర అంశాలకు బడ్జెట్‌లో కేటాయింపులు పెరిగే అవకాశ ముందని ఆర్థికశాఖ వర్గాలు తెలిపాయి. రాజకీయ కోణంలో ఆలోచించి వీటికి నిధులు పెంచే అవకాశముందని సమాచారం. వీటితో పాటు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచు కుని సాగునీటి పారుదల, రైతు భరోసా, వరికి బోనస్, మద్ధతు ధరలు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, రేషన్ కార్డుల్లాంటి వాటికి కూడా బడ్జెట్ లో ప్రాధాన్యత నివ్వనున్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూళ్లు, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూని వర్సిటీ మొదలైన వాటికి కాస్త ఎక్కువ మొత్తం నిధులు కేటాయించనున్నారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# మృతుడి కుటుంబానికి అండగా కందిమల్ల గోపాల్ రెడ్డి

### -రూ.10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత



ప్రజా స్వేచ్ఛ మార్చి 18 రామన్నపేట ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన చిప్పలపల్లి ముత్తయ్య మృతి చెందగా ఆయన మృతికి చింతిస్తూ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి మృతదేహనికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి,వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నవీన్ కుమార్,ఆలకుంట్ల రాజు, ఆవుల పర్వతాలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సుర్వి బాలరాజు,ఓర్స్ తిరుమలయ్య,సుర్వి అశోక్, ముత్యాల శివ,నోముల వంశీ, చిప్పలపల్లి పరశు రాములు, చిప్పలపల్లి కిష్టయ్య, చిప్పలపల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎవరి జనాభా ఎంతో వారికి అంతా భాగస్వామ్యం

### -ముస్త్యాల రాంచంద్రం

ప్రజా స్వేచ్ఛ మార్చి 18 గ్రేటర్ హైదరాబాద్ ప్రతినిధి

భారతీయ మౌనజాతుల ప్రజా సమితి,రాజకీయ పార్టీ యొక్క విధి విధానాలు కేవలం మౌన జాతులకు అనగా ఎస్సీ,ఎస్టీ, బీసీ మరియు మైనారిటీలకే 90 శాతమున్న బడుగు బలహీన వర్గాలు ప్రజలను కొన్నివేల సంవత్సరాలుగా ముక్కలు ముక్కలుగా విడదీసి ఈ రాజకీయ అగ్రవర్ణాలు ఉచిత పథకాల పై ఆశ చూపి మౌనజాతుల యొక్క ఓట్లు కుల్లగొట్టి రాజ్యమేలుతున్నారు దీనిని గమనించిన మౌన జాతులు అంతా ఒక తాటి పైకి వచ్చి ఒక రాజకీయ వేదిక ఏర్పడింది ఎవరి జనాభా ఎంతో వారికి అంత భాగస్వామ్యం అంటూ దాదాపు 50% సీట్లు బీసీలకు.. 20% సీట్లు ఎస్సీలకు..10% సీట్లు ఎస్టీలకు..10% శాతం సీట్లు మైనారిటీ ముస్లింలకు.. మిగతా పది శాతం సీట్లు ఓసి/ఇతరులకు ఇవ్వడం జరుగుతుంది.రానున్న రోజుల్లో తెలంగాణ జరగనున్న ఏ ఎన్నికల్లోనైనా భారతీయ మౌనజాతుల ప్రజా సమితి పోటీ చేసేందుకు అధికారికంగా ఎలక్షన్ కమిషన్ ద్వారా నిర్ణయించబడ్డ కెమెరా గుర్తుతో తెలంగాణ ప్రజల ముందుకు వస్తుందని రాష్ట్ర అధ్యక్షులు ముస్త్యాల రాంచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు.


# దేశానికి ఆదర్శంగా తెలంగాణ



### -చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి పార్లమెంటు సభ్యులు

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బీసీ కుల గణన చేసి అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టడాని పట్టి చూస్తే అర్థమవుతుంది.
ఒక మాట ఇస్తే మా ముఖ్యమంత్రి మా మంత్రులు మా ప్రభుత్వం పట్టుదలతో పని చేస్తుంది.
భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో కుల గణన చేశారు,గతంలో జనగణన చేశారు కానీ కులవారీగా జనగణన కాలేదు!ఇప్పుడు కులగణనను శాస్త్రీయ పద్ధతులు చేసి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టారు. భారతదేశంలో ధబులు ఇంజన్ సర్కార్ అని చెబుతూ, దేశవ్యాప్తంగా ధబులు ఇంజన్ సర్కారు వస్తేనే బాగుపడుతుంది అంటున్నారు కానీ ఈరోజు మహారాష్ట్రలో చూస్తే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అభివృద్ధి వైపు చూడకుండా ఔరంగజేబు టుబ్ ను తీద్దామా క్రిమినల్ రైడ్స్ చేద్దామా అనే ఆలోచనతోటి ముందుకు పోతున్నటువంటిది ఈ డబ్బులు ఇంజన్ సర్కార్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితు బాగా లేనందువల్ల మా ముఖ్యమంత్రి గారు 30,40 సార్లు కేంద్ర మంత్రులను కలవడానికి పోయాడు అంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగుపరచడానికి అని తెలంగాణ ప్రజలు గమనించాలి, పక్క రాష్ట్రంలో పథకాలను అమలు చేయలేక చేతులెత్తేస్తూ క్రిమినల్ రైడ్స్ తీసుకొస్తున్నారు. కానీ తెలంగాణలో పట్టుదలతో 42 శాతం రిజర్వేషన్ సాధించుకునే దిశగా అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసారు.
తెలంగాణలోని ఎనిమిది మంది బిజెపి ఎంపీలు ప్రధానమంత్రి అపాయింట్మెంట్ తీసుకుని అసెంబ్లీలో 42 శాతం ఆమోదం పొందిన ఈ బిల్లును పార్లమెంట్లో 2/3 వంతు ఆమోదింప చేయడానికి కృషి చేయాలన్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని దేశవ్యాప్తంగా బిసి రిజర్వేషన్లను ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏబిసిడి ప్లాన్లను కూడా అమలు చేయాలని కోరుతున్నాం ఇదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా బడుగు బలహీన వర్గాల కోసం కొట్లాడుతూ వారిపై అభివృద్ధి కొరకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# అమ్మ పూజించు -భార్యను ప్రేమించు -సోదరిని దీవించు

### -స్త్రీ చేతిలో దేశం
### ద్రౌపది మర్మా గారు
### భారత రాష్ట్రపతి

### -స్త్రీ చేతిలో ఫైనాన్స్
### నిర్మల సీతారామన్ గారు
### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి

### -శ్రీ చేతులో రాజధాని
### రేఖ గుప్తా గారు
### ఢిల్లీ చీఫ్ మినిస్టర్?




ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్

ఈ నాటి జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నా అమ్మలకు నా అక్కలకు నా చెల్లెమ్మలకు నాతోటి తెలుగింటి ఆడపడుచులందరికీ నా యొక్క హృదయపూర్వక ధన్యవాదాలు మరియు నమస్కారములు
-డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఏమన్నారంటే? ?
1. ప్రతి ఒక వ్యక్తి చదువు కోవాలి న్నాడు.
2. చదువుకుంటే జ్ఞానం వస్తుందన్నాడు .
3. చదువుకుంటే ధైర్యం వస్తుందన్నాడు.
4. చదువుకుంటే మన కలలను నెరవేర్చుకోవచ్చు అన్నాడు.
5. చదువుకుంటే మన లక్ష్యాన్ని చేరవచ్చు అన్నాడు.
6. చదువుకుంటే ప్రశ్నించే తత్వం వస్తుందో అన్నాడు.
7. చదువుకుంటే రాజ్యాన్ని ఏలవచ్చు అన్నాడు.
8. చదువుకుంటే బానిసత్వం పోతుంది అన్నాడు.

1. గౌరవ శ్రీమతి శ్రీ ఉమా కార్తీక్ గారు ఫౌండర్ అండ్ చైర్ పర్సన్ ఆర్ జే ఇన్స్పిరేషన్ హాండ్స్
2. గౌరవ శ్రీమతి శ్రీ పైడి సుచరిత రెడ్డి గారు మేనేజింగ్ డైరెక్టర్ నైన్ స్టార్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అండ్ పైడి రాకేష్ రెడ్డి ఫౌండేషన్
3. గౌరవ శ్రీమతి శ్రీ జి ఉమాదేవి గారు జై భీమ్ పార్టీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మాల మహిళ జేఏసీ అధ్యక్షులు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు
రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

4. గౌరవ శ్రీమతి శ్రీ ఇనుముల రాజేశ్వర్ రెడ్డి గారు ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కాళేశ్వరం ప్రెసిడెంట్ జై భీమ్ పార్టీ కన్వీనర్ తెలంగాణ అండ్ ఆంధ్ర
5. గౌరవ శ్రీమతి శ్రీ బండేలా ఎదలక్ష్మీ గారు తెలంగాణ మాల మహినాడు తెలంగాణ స్టేట్ మహిళా ప్రెసిడెంట్
6. గౌరవ శ్రీమతి శ్రీ ఎస్ రమాదేవి గారు బిజెపి కన్వీనర్ డిటి
7. గౌరవ శ్రీమతి శ్రీ దేవి గారు తెలంగాణ అండ్ ఆంధ్ర జై భీమ్ పార్టీ స్టేట్ కన్వీనర్
8. గౌరవ శ్రీమతి శ్రీ అక్కా ఉమా రాజేంద్ర గౌడ్ గారు సోషల్ జస్టిస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ
బిజెపి మహిళా మోర్చా లీడర్
9. గౌరవ శ్రీమతి శ్రీ జే అపర్ణ గారు జై భీమ్ పార్టీ స్టేట్ కన్వీనర్
10. గౌరవ శ్రీమతి శ్రీ కాంచన జోషి గారు సోషల్ వర్కర్ ఉమెన్స్ స్కిల్ డెవలప్మెంట్
ఆత్మ నిబార్ భారత్ ఆర్ఆర్ డిస్టిక్ బిజెపి అత్తాపూర్ డివిజన్ మహాసచివ సబ్కా సాత్ సబ్ కా వికాస్ సబ్కా ప్రయాజ్ సబ్కా విశ్వాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌశాల గ్రీన్ సేవా ఫౌండేషన్
11. గౌరవ శ్రీమతి శ్రీ విజయ కరుణ కుమారి గారు మాల మహిళ ఇంచార్జ్ కరీంనగర్ డిస్ట్రిక్ట్
12. గౌరవ శ్రీమతి శ్రీ స్వర్ణలత వద్దిరాజు గారు అడ్వకేట్ హైకోర్టు టీఎస్ అండ్ ఏపీ
టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ టి యం వి ఫ్ స్టేట్ ప్రెసిడెంట్ అంబేద్కర్ సేన వరల్డ్ ఆర్గనైజేషన్
నాన్ పొలిటికల్ అండ్ నాన్ ప్రాఫిట్ కో కన్వీనర్
13. గౌరవ శ్రీమతి శ్రీ పి ఉషారాణి గారు బిజెపి మహిళ మోర్చా కూకట్ పల్లి కూకట్ పల్లి అసెంబ్లీ కో కన్వీనర్
14. గౌరవ శ్రీమతి శ్రీ కోటపాటి సుబ్బమ్మ గారు ఆల్ ఇండియా పయోనీర్ స్టేట్ ఉమెన్స్ సెక్రెటరీ
15. గౌరవ శ్రీమతి శ్రీ అరుణ కుమారి గారు కడప డిస్టిక్ కాజీపేట మండల్
16. గౌరవ శ్రీమతి శ్రీ సుర స్రవంతి గారు ఆర్టిఐ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్
17. గౌరవ శ్రీమతి శ్రీ శిల్పికా గారు యాంకర్ అండ్ జర్నలిస్ట్
18. గౌరవ శ్రీమతి శ్రీ మేతారి రోజా రాణి గారు ఫౌండర్ ఆఫ్ తెలంగాణ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్
19. గౌరవ శ్రీమతి శ్రీ తిరుమల దేవి గారు జై భీమ్ పార్టీ స్టేట్ కన్వీనర్

# బిజినెస్

# జియోహాట్‌స్టార్90 రోజులు ఉచితం

### ఐపీఎల్ లవర్స్‌కు భలే ఆఫర్

**న్యూఢిల్లీ, మార్చి 17**
ఐపీఎల్ లవర్స్‌కు రిలయన్స్ జియో బంపర్ ఆఫర్ ఇచ్చింది. త్వరలో ఐపీఎల్ మ్యాచ్‌లు మొదలవుతున్న క్రమంలో ప్రస్తుత, కొత్త జియో సిమ్ కస్టమర్లు రూ.299, ఆపై ప్లాన్లను రిచార్జ్ చేసుకుంటే 90 రోజులపాటు ఉచితంగానే జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ లభించనున్నది మరి. అయితే ప్రస్తుత జియో నెట్‌వర్క్ వినియోగదారులు సోమవారం నుంచి ఈ నెలాఖరు (మార్చి 17 నుంచి మార్చి 31) మధ్య మొబైల్ ఫోన్ రిచార్జ్ చేసుకుంటేనే ఈ సదుపాయం ఉంటుంది.




అలాగే ఈ తేదీల్లో కొత్తగా జియో నెట్‌వర్క్‌లోకి వచ్చే కస్టమర్లు ఈ ఆఫర్ కోసం రూ.299 (1.5జీబీ/డే లేదా ఆపైన), అంతకన్నా ఎక్కువ మొత్తంలో ప్లాన్లనే రిచార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. కాగా, మార్చి 17కు ముందు మొబైల్ రిచార్జ్ చేసుకున్నవారు రూ.100తో యాడ్-ఆన్ ప్యాక్ వేసుకుంటే మార్చి 22 నుంచి జియోహాట్‌స్టార్ ఫ్రీ సబ్‌స్క్రిప్షన్ యాక్టివేట్ అవుతుంది. ఈ నెల 22 నుంచే ఐపీఎల్ మ్యాచ్‌లు ప్రారంభమవుతున్న సంగతి విదితమే. ఇదిలావుంటే ఇంటి కోసం 50 రోజుల జియోఫైబర్/ఎయిర్‌ఫైబర్ ట్రయల్ కనెక్షన్ ఆఫర్ కూడా ఉన్నట్టు జియో చెప్తున్నది.

## స్టాక్ మార్కెట్లు జంప్..! 1,130 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీగా లాభపడ్డాయి. చాలారోజుల రోజుల తర్వాత సెన్సెక్స్ వెయ్యిపాయింట్లకుపైగా లాభపడింది. దాంతో సెన్సెక్స్ 75వేల పాయింట్ల ఎగువ ముగియగా.. నిఫ్టీ 23వేల పాయింట్లకు చేరువైంది. ప్రపంచ మార్కెట్లలో సానుకూల పవనాలు, బ్యాంకింగ్ రంగంలో కొనుగోళ్లతో మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,608.66 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ప్రారంభంలోనే సెన్సెక్స్ 400 పాయింట్లకుపైగా లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత సూచీలు పెరుగుతూ వచ్చాయి.ఈ క్రమంలో సెన్సెక్స్ ఇంట్రాడేలో 74,480.15 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. 75,385.76 పాయింట్ల గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 1,131.30 పాయింట్ల లాభంతో 75,301.26 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ సైతం 325.55 పాయింట్లు పెరిగి.. 22,834.30 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,715 షేర్లు లాభపడ్డాయి. 1,153 షేర్లు నష్టపోగా.. మరో 117 షేర్లు మారలేదు. నిఫ్టీలో ఐసీఐసీఐ బ్యాంక్, ఎంఅండ్ఎం, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా తదితర షేర్లు నష్టపోయాయి. అన్ని రంగాల సూచీలు ఆటో, క్యాపిటల్ గూడ్స్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మెటల్, పవర్, రియాల్టీ, మీడియా ఇండెక్స్ రెండు నుంచి మూడుశాతం వరకు పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి రెండుశాతానికిపైగా పెరిగాయి.

## త్వరలో భారత్‌కు టెస్లా.. వై మోడల్ వెర్షన్‌ను తీసుకువచ్చేందుకు ప్లాన్..!

ప్రముఖ ఎలక్ట్రిక్ కార్ల కంపెనీ టెస్లా భారత్‌లోకి ప్రవేశించనున్నది. భారత్‌లో తక్కువ ధరకే వై మోడల్ వెర్షన్‌ను త్వరలో తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నది. కొత్త మోడల్ కారు తయారీ ఖర్చు దాదాపు 20శాతం తగ్గనున్నట్లు తెలుస్తున్నది. టెస్లా దీన్నీ సరసమైన ఎస్‌యూవీగా మార్చే అవకాశం ఉన్నది. అయితే, ఇది పూర్తిగా కొత్త మోడల్ కాదని.. ఇప్పటికే ఉన్న మోడల్ 'వై'కి అప్‌డేటెడ్ వెర్షన్. భారత్‌లో తక్కువ ధరలో వేరియంట్స్‌ని లాంచ్ చేయాలని యోచిస్తున్నట్లు తెలుస్తున్నది టెస్లా తక్కువ ధర ఎలక్ట్రిక్ కార్లతోనే భారత మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చే అవకాశాలున్నాయని పలు మీడియా నివేదికలు పేర్కొన్నాయి. కంపెనీ భారత్‌లో సుమారు రూ.21లక్షల ప్రారంభ ధరతోనే ఎలక్ట్రిక్ కార్‌ని లాంచ్ చేసే అవకాశాలున్నట్లు పలు నివేదికలు చెప్పాయి. కంపెనీ మొదట బెర్లిన్ గిగాఫ్యాక్టరీలో తయారైన వాహనాలను భారత్‌కు



తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తున్నది. భారత్‌లో లాంచ్ గురించి టెస్లా ఇప్పటి వరకు అధికారిక ప్రకటన చేయలేదు. కొత్త మోడల్‌కు ఈ41 అనే కోడ్ నేమ్ ఇచ్చిందని.. దాని ఉత్పత్తి 2025లో చైనాలో మొదలవుతుందని భావిస్తున్నారు. ఈ మోడల్ యూరప్, ఉత్తర అమెరికాలోను తయారు చేయనున్నట్లు తెలుస్తున్నది. టెస్లా షాంఘై ప్లాంట్ ప్రధానంగా చైనీస్ మార్కెట్ కోసం ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ యూఎస్‌లో సైతం ఉత్పత్తి పెంచాలని యోచిస్తోంది. టెస్లా కొత్త వై ధరను తగ్గించడంలో విజయవంతమైతే.. ధర రూ.21లక్షల నుంచి రూ.25లక్షల మధ్య ఉండవచ్చని తెలుస్తున్నది. అయితే, కంపెనీ ధర తగ్గిస్తే కొన్ని ఫీచర్స్‌ను తొలగించే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. హీటెడ్ సీట్స్, రియర్ ఎంటర్‌టైన్‌మెంట్ స్క్రీన్ తదితర ఫీచర్స్‌ను తొలగించనున్నట్లు సమాచారం. కొత్త మోడల్ వై ఇప్పటికే ఉన్న మోటార్, బ్యాటరీ సెటప్‌తోనే రానున్నది. దాంతో కారు ఫర్ఫామెన్స్‌లో పెద్దగా మార్పు ఉండదు. కొత్త మోడల్ వై ప్రస్తుత మోడల్ కంటే కారు చిన్నగా ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తుండగా.. ఈ విషయంలో కంపెనీ ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. నివేదిక ప్రకారం.. కారు పరిమాణంలో స్వల్ప మార్పు ఉండవచ్చని.. బాడీ డిజైన్‌లో మార్పులు ఉండవని తెలుస్తుంది. ఈ కొత్త బడ్జెట్ ఫ్రెండ్లీ మోడల్ వై ప్రస్తుతం ఉన్న ప్రొడక్షన్ లైన్లలో నిర్మించనున్నట్లు కంపెనీ పేర్కొంది. కంపెనీ ప్రస్తుత, రాబోయే ప్లాట్‌ఫామ్స్‌ను ఫీచర్స్‌ను మిళితం చేయనున్నది.

# పటిష్టంగా ఢిల్లీ బౌలింగ్ లైనప్

### ఈ సీజన్ లో టైటిల్ పై ఢిల్లీ ఆశలు

ఐపీఎల్ లో ప్రారంభంనుంచి ఆడుతున్న కొన్ని జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. ఆరంభంలో ఢిల్లీ డేర్ డెవిల్స్ గా బరిలోకి దిగి, మధ్యలో క్యాపిటల్స్ గా పేరు మార్చుకుంది. పేరు మారినా, జట్టు రాత మారలేదు. 17 ఏళ్ల ప్రస్థానంలో ఢిల్లీ కేవలం ఒక్కసారి మాత్రమే ఫైనల్స్ కు చేరింది. 2020 సీజన్లో ఫైనల్లో ముంబై ఇండియన్స్ చేతిలో ఓడిపోయింది. ఇక ఈ ఏడాది మరింత చాలెంజింగ్ గా ఆ జట్టుకు ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. విధ్వంసక ప్లేయర్ రిషభ్ పంత్, అటు కెప్టెన్సీ నుంచి , ఇటు జట్టు నుంచి వైదొలిగాడు. అతని స్థానంలో స్టార్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ ను కెప్టెన్ గా నియమించింది. అయితే అంతగా అనుభవం లేని అక్షర్ ఈ సీజన్ లో ఎలా నెట్టుకొస్తాడో చూడాలి. అయితే అతనికి డిప్యూటీగా బాగా అనుభవం ఉన్న సౌతాఫ్రికా మాజీ ఫాఫ్ డుప్లెసిస్ ఉండటం ప్లస్ పాయింట్. అనాదిగా ఢిల్లీ బ్యాటింగ్ కు పెట్టింది పేరు. ఆస్ట్రేలియన్ యువ ఓపెనర్ జాక్ ఫ్రేసర్ మెక్ గర్క్, కేఎల్ రాహుల్, డుప్లెసిస్ లతో బలంగా ఉంది. కన్సిస్టెన్సీకి వీరు చిరునామాగా ఉంటారు. అయితే అనుభవం లేని మిడిలార్డర్ ఢిల్లీకి బలహీనతగా



మారింది. అభిషేక్ పోరెల్, అశుతోష్ శర్మలతోపాటు అక్షర్ పటేల్, ట్రిస్టన్ స్టబ్స్ తదితరులు ఉన్నా, తొలి ఇద్దరు అంతగా ప్రూవ్ చేసుకోలేదు. అయితే వారి టాలెంట్ పై ఎలాంటి సందేహం లేదు. అక్షర్, స్టబ్స్ బ్యాటింగ్ లోనూ అదరగొడుతుండటం ప్లస్ పాయింట్. వెటరన్ కరుణ్ నాయర్ కూడా అందుబాటులో ఉన్నాడు. డొమెస్టిక్ లో అద్భుత ఫామ్ ను చాటుకుని అందరి దృష్టిని ఆకర్షించాడు. ఇక విధ్వంసక ప్లేయర్ హేరీ బ్రూక్ టోర్నీ నుంచి అర్థాంతరంగా వైదొలగడం మైనస్ పాయింట్. అతని స్థానంలో మరెవరినైనా ఎంపిక చేస్తుందో చూడాలి. ఈ సీజన్ లో ఢిల్లీ తమ బౌలింగ్ లైనప్ ను బలంగా మార్చింది. ఆసీస్ స్పీడ్ స్టర్ మిషెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, ముఖేశ్ కుమార్, నటరాజన్, మోహిత్ శర్మలతో చాలా పటిష్టంగా ఉంది. బౌలింగ్ లో అందరూ నిరూపించుకున్నావారే. మొత్తం మీద ఈ జట్టును అక్షర్ ఈ సీజన్ లో ఎలా నడిపిస్తాడో చూడాలి. ఇక అందరూ అనుకున్నట్లుగా కెప్టెన్ గా కాకపోవడం రాహుల్ మైనస్ పాయింట్. అది తన ఆటపై ప్రభావం చూపించకుండా తను జాగ్రత్త పడాలి. అలాగే తన స్వార్థం కోసం కాకుండా, జట్టు ప్రయోజనల కోసం ఆడాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. డీసీ ప్లేయింగ్ లెవన్ (అంచనా): జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్, కేఎల్ రాహుల్, ఫాఫ్ డు ప్లెసిస్, అభిషేక్ పోరెల్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, మిషెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, ముకేశ్ కుమార్, మోహిత్ శర్మ, టి. నటరాజన్, అశుతోష్ శర్మ, కరుణ్ నాయర్.

## రోహిత్ శర్మకు నీతా అంబానీ లగ్జరీ కారు గిఫ్ట్!

నీతా అంబానీ.. దాతృత్వ, సామాజిక సేవా కార్యక్రమాలతో నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. అలానే ఓవైపు రిలయన్స్ ఫౌండేషన్ బాధ్యతలు చూసుకుంటూనే.. మరోవైపు ఫ్రాంఛైజీ క్రికెట్ వ్యవహారాలూ చూసుకుంటుంటారు. అలానే పలు సందర్భాల్లో టీమిండియా అపురూప విజయాలను సాధించినప్పుడు, ఆటగాళ్లను అభినందించడంతో పాటు వారికి సత్కారాలు కూడా చేస్తుంటారు. అయితే తాజాగా ఆమె.. భారత జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ సాధించడంతో కెప్టెన్ రోహిత్ శర్మకు అత్యంత ఖరీదైన బుగాటీ కారును బహుమతిగా ఇచ్చినట్లు నెట్టింట్లో ఫొటోలు వైరల్ గా మారాయి.నీతా అంబానీ.. రోహిత్ కు కారు గిఫ్ట్ గా ఇచ్చినట్లు ఫొటోలు చక్కర్లు కొట్టడంతో, క్రికెట్ అభిమానులు ఆ ఫొటోలను



మరింత షేర్ చేశారు. కానీ వాస్తవంగా ఆ వార్తలో నిజం లేదని తెలిసింది. ఆ ఫొటోలు పూర్తిగా ఏఐ సాయంతో రూపొందించినవని అని స్పష్టంగా తెలుస్తోంది. ఆ ఫొటోల్లో ఉన్న ముఖాలను చూస్తే అవి ఫేక్ అని అర్థమైపోతుంది. పైగా నీతా అంబానీ ఖరీదైన కారును బహుమతిగా ఇచ్చినట్లు మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ వార్తలు రాలేదు. రిలయన్స్ నుంచి కూడా ఎటువంటి అధికార ప్రకటన రాలేదు. కాగా, ఈ మధ్య కాలంలో ఏఐ జనరేటెడ్ టూల్స్ ఫ్రీగా భారీగా అందుబాటులోకి రావడంతో.. ఇలాంటి మాయ ఫొటోలు ఎక్కువగా నెట్టింట్లో దర్శనమిస్తున్నాయి. ఇకపోతే.. నీతా అంబానీ యజమానిగా వ్యవహరిస్తోన్న ఐపీఎల్ ముంబయి ఇండియన్స్ టీమ్ కు రోహిత్ శర్మ కెప్టెన్ గా కొంతకాలం ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మాత్రం ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే ముంబయి ఇండియన్స్ లవర్స్ ఫేస్‌బుక్ పేజీ నుంచి ఈ ఖరీదైన కారు గిఫ్ట్‌కు సంబంధించిన ఫొటోలు బయటకొచ్చాయి.

# స్పోర్ట్స్

## ఐపీఎల్ మ్యాచ్ వీక్షకులకు బంపర్ బొనాంజా

### వీక్షకులకు ఉచిత మెట్రో రైలు రవాణా
### చెన్నై మెట్రో శాఖ కీలక నిర్ణయం

క్రికెట్ ప్రపంచంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ప్రారంభానికి సిద్ధమైంది. కొన్ని గంటల్లో ఈ మహా క్రీడా సంగ్రామం ప్రారంభం కానుండగా.. మ్యాచ్ వీక్షించే అభిమానులకు బంపర్ బొనాంజా తగిలింది. క్రికెట్ ప్రియులు అతికష్టంగా సంపాదించిన ఐపీఎల్ మ్యాచ్‌కు సంబంధించి చెన్నై




మెట్రో శాఖ బంపర్ ఆఫర్ ప్రకటించింది. మ్యాచ్ చూసే ప్రజలందరికీ ఉచిత మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు శుభవార్త వెల్లడించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి ప్రేక్షకుడికి ఉచితంగా మెట్రో రైలు రవాణా కల్పిస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.తమిళనాడు తరపున ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే. విజిల్ పోడు అంటూ ఎల్లో ఆర్మీ ఐపీఎల్‌లో రచ్చ చేస్తోంది. ఎల్లో ఆర్మీకి తమిళనాడు వ్యాప్తంగానే కాకుండా దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. మరి అలాంటి చెన్నై సూపర్ కింగ్స్ తమపై ఆదరభిమానులు చూపిస్తున్న ప్రేక్షకులకు అదిరిపోయే కానుక అందించింది. మ్యాచ్‌లకు వచ్చే ప్రతి ప్రేక్షకుడికి ఉచిత మెట్రో రైలు కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఐపీఎల్ సీజన్‌లో ప్రయాణికులందరికీ చెన్నైలో ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తూ మెట్రో సంస్థ ప్రకటించింది. క్రికెట్ మ్యాచ్‌లు చూసే ప్రతి వీక్షకుడికి చెన్నై సూపర్ కింగ్స్‌తో చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ ఒప్పందం కుదుర్చుకుంది. ఐపీఎల్‌లో జరిగే ప్రతి మ్యాచ్ కు వెళ్లే ప్రేక్షకుడికి ఉచిత ప్రయాణం అందించనున్నట్లు ఒప్పందం కుదుర్చుకున్నారు. మెట్రో స్టేషన్ నుంచి గవర్నర్‌మెంట్ ఎస్టేట్ వరకూ రాను పోను మెట్రో రైలు సేవలు క్రికెట్ వీక్షకులు ఉచితంగా వినియోగించుకోవచ్చు.ఉచిత ప్రయాణ సదుపాయానికి సంబంధించిన కొన్ని నిబంధనలు విడుదల చేసింది. మ్యాచ్‌లు ఉన్న రోజులు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. మెట్రో రైలు సేవలు వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. మ్యాచ్ జరిగిన రోజు అర్ధరాత్రి ఒంటి గంట వరకూ మెట్రో సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి మెట్రో రైలు సేవల వేళలను చెన్నై మెట్రో సంస్థ ప్రకటించనుంది.



# వరుస సినిమాలతో స్పీడ్‌పెంచిన రితికాసింగ్



చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుత్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. విక్టరీ వెంకటేశ్ నటించిన గురు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హీరోయిన్ రితికా సింగ్. ఈ మూవీ తర్వాత అంతగా ఆఫర్స్ రాలేదు.. తెలుగులో పెద్దగా కనిపించక పోయినా తమిళ్ లో సినిమాలు చేస్తుంది. చిన్నప్పటి నుంచి కిక్ బాక్సింగ్ లో శిక్షణ తీసుకున్న రితికా సింగ్ బాక్సింగ్ నేపథ్య కథతో తీసిన 'సాలా ఖదూస్' మూవీతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే సినిమా తమిళంలో ఇరుడి సుత్రు పేరుతో రీమేక్ అయ్యింది. ఇది కూడా మంచి విజయం సాధించింది. ఇప్పుడు తెలుగుతోపాటు తమిళం, మలయాళం చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకుంటుంది. గురు సినిమా తర్వాత తర్వాత విజయ్ సేతుపతితో కలిసి ఆండవన్ కట్టలై, అలాగే రాఘవ లారెన్స్ సరసన శివలింగ సినిమాల్లో నటించింది రితిక. ఈ రెండు చిత్రాలు కూడా హిట్ గా నిలిచాయి. గురు తర్వాత నేరుగా మరే తెలుగు సినిమాలోనూ నటించలేదు రితిక. కేవలం నీవెవ్వరో అనే సినిమాలో కనిపించింది. ఇక ఈ ముద్దుగుమ్మ చివరిగా రజనీకాంత్ వెట్టయాన్ సినిమాలో నటించింది. వెట్టయాన్ చిత్రంలో కీలకపాత్ర పోషించింది. ఇందులో పవర్ ఫుల్ పోలీసాఫీసర్ గా ఆకట్టుకుందీ అందాల తార. సినిమాల సంగతి పక్కన పెడితే.. రితిక సోషల్ మీడియలో ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. ఈ ముద్దుగుమ్మ చేసే వర్కౌట్లకు అభిమానులు, నెటిజన్లు ఆశ్చర్యపోతుంటారు. అలాగే కొన్ని క్రేజీ ఫోటోలను కూడా సోషల్ మీడియాలో పంచుకుంటూ ఉంటుంది ఈ వయ్యారి భామ. తాజాగా రితిక షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి.

# కోర్టు మూవీలో అందరినీ ఆకట్టుకున్న ముద్దుగుమ్మ శ్రీదేవి

కోర్టు మూవీలో జాబిలి పాత్రలో తన నటనతో అందరినీ మాయ చేస్తున్న ముద్దుగుమ్మ శ్రీదేవి. ఈ అమ్మడుగు గురించి ఎంత చెప్పినా తక్కువే. తళుక్కుమనే అందం ఈ బ్యూటీ సొంతం. కోర్టు మూవీ రిలీజైన తర్వాత ఈ బ్యూటీ గురించి నెటిజన్స్ తెగ వెతికేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ బ్యూటీ కొన్ని ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందాల ముద్దుగుమ్మ శ్రీదేవి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నాని నిర్మాతగా ప్రియదర్శి ప్రధాన పాత్రలో తెరకెక్కిన కోర్టు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఇందులో పేదింటి అమ్మాయిగా శ్రీదేవి జాబిలి పాత్రలో నటించి తన పాత్రకు ప్రాణం పోసిందనే చెప్పాలి. దీంతో శ్రీదేవి నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయితుండటంతో చాలా మంది ఎవరు ఈ బ్యూటీ అంటూ నెట్టింట తెగ సెర్చ్ చేస్తున్నారు. అయితే కోర్టు మూవీలో జాబిల్లి పాత్రలో మెరిసిన చిన్నది ఏపీలోని కాకినాడకు చెందిన తెలుగు అమ్మాయినే ఈ ముద్దుగుమ్మనంట. దీంతో ఈ బ్యూటీ గురించి నెట్టింట్లో తెగ సెర్చ్ చేయగా జాబిలి పాత ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో బ్యూటీ అందానికి ప్రతి ఒక్కరూ ఫ్యాన్ అయిపోతున్నారు. ఈ మూవీతోనే ఈ చిన్నది కుర్రకారు క్రష్ అయ్యిపోయింది. శ్రీదేవి పాత ఫొటోస్ చూసిన నెటిజన్స్ తన అందానికి మంత్ర ముగ్ధులు అవుతున్నారు. ఈ అమ్మడు తప్పకుండా స్టార్ హీరోయిన్ అవ్వడం కావడం పక్కా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం కోర్టు మూవీలో జాబిలిగా కుర్రకారు మనసు దోచేసిన ఈ ముద్దుగుమ్మ ఫొటోలపై మీరు కూడా ఓ లుక్ వేయండి.

# చీరకట్టులో ఆ అందమే వేరబ్బా..

ప్రస్తుతం సోషల్ మీడియాలో నెటిజన్స్ హృదయాలను కట్టిపడేస్తుంది ఓ హీరోయిన్. చీరకట్టులో మరింత అందంగా కనిపిస్తూనే మెస్మరైజ్ చేస్తుంది. ఒకే ఒక్క సినిమాతోనే కుర్రాళ్ల గుండెలను దొచేసిన ఈ వయ్యారిని గుర్తుపట్టారా.. ? తనే హీరోయిన్ భవ్య త్రిఖ.మలయాళీ బ్యూటీ భవ్య త్రిఖ. తెలుగు, తమిళం, మలయాళం ప్రేక్షకులకు సుపరిచమైన హీరోయిన్. జ్యో సినిమాతో ఈ బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఫస్ట్ మూవీతోనే స్టార్ హీరోయిన్ రేంజ్ ఫాలోయింగ్ సొంతం చేసుకుంది.తమిళంలో విడుదలైన జ్యో సినిమాను ఇటు తెలుగులోనూ డబ్ చేశారు. అందమైన ప్రేమకథగా వచ్చిన ఈ మూవీలో రియో రాజ్ సరసన భవ్య త్రిఖ నటించింది. ఫస్ట్ మూవీతోనే అందం, అభినయంతో కట్టిపడేసింది.అయితే జ్యో సినిమా తర్వాత ఈ బ్యూటీకి తెలుగులో అంతగా ఆఫర్స్ రాలేదు. కానీ మలయాళంలో మాత్రం అవకాశాలు క్యూ కట్టాయి. ప్రస్తుతం అక్కడే వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది భవ్య.అలాగే అటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పుడూ మోడ్రన్ దుస్తులలోనే కాకుండా చీరకట్టులో, లంగావోణిలో ఫోటోస్ షేర్ చేస్తూ కట్టిపడేస్తుంది భవ్య. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ ఆకట్టుకుంటున్నాయి






# ఎంఎస్ ధోనితో యానిమల్ సినిమా తీసిన సందీప్‌రెడ్డి.?

ఇండియన్ స్టార్ క్రికెటర్ ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో నటించాడు. ధోని ఏంటి యానిమల్ సినిమా ఏంటి అనుకుంటున్నారా విషయం ఉందండి. ప్రముఖ ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ఈమోటోరాడ్. తన కంపెనీ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోనిని నియమించుకున్న విషయం తెలిసిందే. ఎలక్ట్రిక్ సైకిల్ బ్రాండ్ ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ధోనీతో కలిసి ఒక యాడ్‌ను విడుదల చేసింది ఈ కంపెనీ. ఇందులో యానిమల్ సినిమాలో ఎంఎస్ ధోని నటిస్తే ఎలా ఉంటుందో అచ్చుగుద్దినట్లు ఫన్నీగా దింపారు దర్శకుడు సందీప్ రెడ్డి. ఎంఎస్ ధోని యానిమల్ సినిమాలో రణ్‌విజయ్ సింగ్(యానిమల్ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ పాత్ర పేరు)లా కనిపించడం.. ఇంటర్వెల్‌కి ముందు బ్లూ కోట్ లో బ్లాక్ కలర్ కార్ నుంచి దిగే సీన్, సినిమా ప్రారంభంలో హీరోయిన్ ఇంటికి హీరో వెళ్లే సీన్, క్లైమాక్స్ లో సైగ చేసి చూపించే సీన్. ఇలా రణ్‌బీర్ చేసే ప్రతి సీన్‌ని ధోనితో చేయించాడు సందీప్. ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్‌గా ఉన్న ఈ స్పూఫ్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492